క్లుప్తంగా

మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి



సిరికొండ: రైతులు తమ వ్యవసాయ మోటార్లకు 3 కేవీఆర్ రేటింగ్ గల కెపాసిటర్లను బిగించుకోవాలని ట్రాన్స్‌కో డిచ్‌పల్లి డీఈ ఉత్తమ్ జాడే సూచించారు. మండలంలోని కొండూర్ గ్రామంలో మంగళవారం ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పొలంబాటలో డీఈ ముఖ్య అతిథిగా పాల్గొని,మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా మరమ్మతులు ఉంటే రైతులు చేయవద్దని, సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు డీడీలు కట్టిన వాటికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటవెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు.సిరికొండ సెక్షన్ ఏఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి



సిరికొండ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మండల కేంద్రంలో బుధవారం బంద్ నిర్వహించనున్నట్లు హిందూ సమాఖ్య సభ్యులు తెలిపారు. ఈమేరకు బంద్‌ను పాటించి, విజయవంతం చేయాలని వారు మంగళవారం దుకాణదారుల వద్దకు వెళ్లి కోరారు. నాయకులు సతీష్, గోపి, శ్రావణ్‌రెడ్డి, బాబురావు, త్యాగరాజు, మారుతి పాల్గొన్నారు.

జన జాగరణ..



నిజామాబాద్ రూరల్: నగరంలో నేడు నిర్వహించనున్న కాగడాల ప్రదర్శన, జన జాగరణను కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నగరంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కార్పొరేట్లకే పెద్దపీట వేసిందన్నారు. వెంటనే అసంఘటిత కార్మికులకు యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీములు ప్రవేశపెట్టాలని, ధరలకు పెరుగుదలకు అరికట్టాలన్నారు. నాయకులు ఓమయ్య, సుధాకర్, శివ, వెంకటి ఉన్నారు.

వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం



జక్రాన్‌పల్లి: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే వేదిక ముఖ్య లక్ష్యమని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ రామకృష్ణ స్పష్టం చేశారు. మండలంలోని పడకల్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం డిచ్‌పల్లి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులు, మీటర్లు సకాలంలో మార్చకపోవడం, విద్యుత్ బిల్లుల సవరణ, ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో ఇవ్వకపోవడం వంటి సమస్యలను వేదిక ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి ఫిర్యాదులు రాకపోవడం ఉద్యోగుల పనితీరుకు నిదర్శనమని అన్నారు. వేదిక ఫైనాన్స్ సభ్యుడు కిషన్, ఫోర్త్ మెంబర్ రాజాగౌడ్, పడకల్ ఏఈ భాస్కర్, జక్రాన్‌పల్లి ఏఈ వరప్రసాద్, డివిజన్ ఏఈలు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, జేఏఎల్ఎం, జూనియర్ జేఎల్ఎంలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



జక్రాన్‌పల్లి: మండలంలోని బాలానగర్, జక్రాన్‌పల్లి, అర్గుల్ వద్ద మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని నాలుగు బైక్‌లను సీజ్ చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆగస్టు 15 తరువాత హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

నిజామాబాద్ రూరల్: మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ (బీఎల్‌టీయూ) నాయకులు కోరారు. నగరంలో మంగళవారం వారు మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌తో యూనియన్ జాయింట్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు.

అధ్వానంగా జనప్రియనగర్

- కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు కరువు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ముబారక్‌నగర్ ప్రాంతంలోని జనప్రియనగర్ కాలనీ అధ్వానంగా మారింది. కాలనీలో కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రెయినేజీలు లేక స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసినపుడు వర్షపునీరు కాలనీలో ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. కాలనీలోని ఖాళీప్రదేశాలు, ఇళ్ల మధ్య నీరు నిలిచి ఉండటంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. దోమలు సైతం విజృంభించడంతో రోగాలపాలు అవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

కాలనీలో సుమారు 600 నుంచి 700 మంది వరకు నివసిస్తున్నారు. కాలనీలో ఇప్పటికీ మట్టిరోడ్లే ఉండటంతో వర్షాలకు బురదమయంగా మారుతున్నాయి. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి. అలాగే డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లలోని మురుగునీరంతా రోడ్లపై పారుతుంది. ఖాళీ ప్రదేశాల్లో నిలుస్తుంది. వీధుల్లో వీధిదీపాలు సైతం లేకపోవడంతో రాత్రివేళ బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. చీకట్లో బురదరోడ్లపై వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. కాలనీలో నివాసాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నా, సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు, నీరు నిల్వ ఉండడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. దట్టమైన పిచ్చి మొక్కలు ఉండడంతో దొంగల భయం కూడా ఎక్కువగా ఉందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీకి పన్నులు కూడా చెల్లిస్తున్నామని, కానీ సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.





జనప్రియనగర్‌కాలనీలో బురదమయంగా మారిన మట్టిరోడ్లు

అధికారులు స్పందించాలి

కాలనీలోని మట్టిరోడ్లు వర్షాలకు బురదమయంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే కాలనీ సమస్యలను పరిష్కరించాలి.

–రవి, కాలనీవాసి

సమస్యలను పరిష్కరించాలి

కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులకు ఎన్నోసార్లు విన్నవించాం. కానీ ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు. అధికారులు కూడా ఇటు వైపు రావడం లేదు. మా సమస్యలు వెంటనే అధికారులు పరిష్కరించాలి.

–సురేష్, కాలనీవాసి

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ (పోస్టల్) ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుస్మిత బెనర్జీ కోరారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మినీ సెమినార్ హాల్‌లో మంగళవారం వర్సిటీ అధ్యాపకులు, సిబ్బందికి పోస్టల్ సేవలపై వారు అవగాహన కల్పించారు. పోస్టల్ సేవింగ్ ఖాతాలు, డిపాజిట్స్, సుకన్య సమృద్ధి యోజన, జన సురక్ష స్కీం, బీమా స్కీములు యాక్సిడెంట్ బీమా (టాటా ఏఐజీ), గ్రామీణ తపాల బీమా, పీఎం జేజేవై, ఎంఎస్‌బీఐ సేవలపై అవగాహన కల్పించారు. తెయూ సబ్ పోస్ట్‌మాస్టర్ చరణ్, స్నేహిత్, సుశాంత్, మంతెన రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తపాలా సేవలపై అవగాహన కల్పిస్తున్న సుస్మిత బెనర్జీ

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఇచ్చిన హామీమేరకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తోందని మోపాల్ సొసైటీ చైర్మన్ గ్యానాజీ గంగారెడ్డి తెలిపారు. మోపాల్ సొసైటీ పరిధిలోని రైతులకు మంగళవారం నగరశివారులోని బోర్గాం(పి)లోగల డీసీసీబీ వినాయక్‌నగర్ శాఖలో స్వల్పకాలిక పంట రుణాలను ఆయన మంజూరుచేశారు. ఈసందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు రూ.81.86లక్షలు పంట రుణాలను అందజేశామన్నారు. రుణమాఫీ అయిన రైతులకు కూడా తిరిగి పంట రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ పెర్క తిరుపతి, సీఈఓ సాయి చంద్, డైరెక్టర్లు ఉమాపతిరావు, సుమన్, రాజశేఖర్‌రెడ్డి, నరేందర్, నానుసింగ్ పాల్గొన్నారు.



రైతులకు పంట రుణాలను అందజేస్తున్న గంగారెడ్డి

నిజామాబాద్‌రూరల్: మాధవనగర్ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని ఇటీవల రుణమాఫీ పొందిన రైతులకు చైర్మన్ దాసరి నాగేశ్వరరావు, సీఈవో వంశీకృష్ణ మంగళవారం క్రాప్‌లోన్‌లకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై దాడులు సరికాదు



జక్రాన్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సుభాష్‌నగర్/జక్రాన్‌పల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేయడం సరికాదని హిందూసంఘాల నాయకులు అన్నారు. దాడికి నిరసనగా మంగళవారం జిల్లాకేంద్రంతోపాటు జక్రాన్‌పల్లిలో వారు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మతోన్మాదుల చేతుల్లో మరణించిన వారికి నివాళులు అలర్పించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ నేతలు ఉన్నారు.



నగరంలో..

ర్యాగింగ్‌ను అరికట్టాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వసతిగృహాల్లో ర్యాగింగ్‌ను అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సంక్షేమ హాస్టల్స్ అధికారులను కోరారు. నగరంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డెన్లు హాస్టల్స్‌లో జరిగే వికృత చేష్టలను మార్చకపోతే పైఅధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. బాలికల హాస్టల్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. నాయకులు అక్షయ్, రాకేష్, బిందు, దేవిక, లహరి, రాజు పాల్గొన్నారు.

రెవెన్యూ మంత్రిని కలిసిన ఉద్యోగులు



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో జిల్లా రెవెన్యూశాఖ ఉద్యోగులు (ట్రెసా) కలిశారు. డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని, తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో బదిలీ అయ్యే వారిని అయా జిల్లాలకు బదిలీ చేయాలన్నారు. అలాగే ఇతర సమస్యలనూ మంత్రికి వివరించినట్లు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు రమన్‌రెడ్డి తెలిపారు.

సంక్షిప్తం

హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



డిచ్‌పల్లి/నిజామాబాద్‌అర్బన్/సిరికొండ:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు మంగళవారం జిల్లాకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఆయన తొలిసారిగా హైదరాబాద్‌కు వస్తుండటంతో స్వాగతం పలకడానికి వెళుతున్నట్లు వారు తెలిపారు. ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు సరికాల పోశెట్టి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్, నాగం రాజేష్, రొడ్డ ప్రవీణ్, సురేష్, తెడ్డు గంగారాం, మారుతి, సూరజ్, బీరప్ప, మహేష్, ప్రదీప్, రాంచంద్రం, శేఖర్, సాయిలు, మహేష్, బాలు, సాయి, రమేష్, పిప్రెర సంజీవ్, రవిశంకర్, శ్రీధర్, కృష్ణ, సత్యం, రంజిత్, నర్సయ్య, రాజేందర్ తదితరులు ఉన్నారు.



చింతలూర్‌లో ఓపెన్ స్కూల్ ప్రారంభం

జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రారంభమైనట్లు హెచ్‌ఎం లచ్చన్న తెలిపారు. ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో ప్రవేశాల కోసం వచ్చే నెల 20 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అపరాధ రుసుముతో అక్టోబర్ 3వరకు అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 94407 57604ను సంప్రదించాలన్నారు.

కేశ్‌పల్లిలో వైద్య శిబిరం



జక్రాన్‌పల్లి: మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పడకల్ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఆయుష్ ఇన్‌చార్జి నారాయణరావు విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.వైద్యసిబ్బంది లలిత, వందనరెడ్డి, పురుషోత్తం, గౌతంరాజు, మహేందర్ పాల్గొన్నారు.

వర్క్‌షాపు ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: నగరంలో మంగళవారం వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాన్యం వర్క్‌షాపును ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజు ప్రారంభించారు. సర్వీస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, వీటీఐ ప్రిన్సిపల్ రాజమౌళి, నిజామాబాద్ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోనిక కోటగల్లి బాలికల పాఠశాలలో ఎస్సెస్సీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం గోర్తి ఈశ్వరి ట్రస్టు ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రదానం చేశారు. హెచ్‌ఎం సాయారెడ్డి, ట్రస్టు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, హెచ్‌ఎం సత్యనారాయణ, నాగమణి, ఉపాధ్యాయులు అనురాధ, పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



సుభాష్‌నగర్: ఆలూరులోని నిరుపేద నగేష్ కుటుంబానికి మంగళవారం నిజామాబాద్ వంజరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు మాస్టర్ శంకర్, ప్రధానకార్యదర్శి పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, జిల్లా వంజరి సంఘం అధ్యక్షుడు బోనేకర్ భూమయ్య, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి



జక్రాన్‌పల్లి: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ (హైదరాబాద్ సర్కిల్)రాజేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాలలో మంగళవారం కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా రాజేష్‌కుమార్ మాట్లాడుతూ.. కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు సైతం కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం సీజీఎం రాజేష్‌కుమార్‌ను ఉపాధ్యాయులు సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డిప్యూటీ జనరల్ మేనేజర్ బిజయ్‌కుమార్ సాహు, నిజామాబాద్ రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి, ఎస్‌బీఐ మేనేజర్లు అరుణ్‌కుమార్, శ్రీనివాస్, రవి, ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య పెంచాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ అన్నారు. నగరంలో మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను ఈ నెల 20వరకు తీసుకోవచ్చని అన్నారు. అలాగే విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలన్నారు. అవసరమైతే మరిన్ని పాఠ్యపుస్తకాలను ఇంటర్ బోర్డు నుంచి తెప్పించడానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే కళాశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత, మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడంపై ప్రిన్సిపాల్స్ దృష్టిసారించాలని ఆదేశించారు. విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్, సెల్‌ఫోన్ల వాడకం నిషేధించాలని, వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలి





మోపాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు.. బోర్గాం(పి) గ్రామంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలని హర్ ఘర్ తిరంగా జిల్లా సహ ఇన్‌చార్జి సందీప్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సందీప్‌కుమార్ మాట్లాడుతూ.. అమరుల త్యాగాలు స్మరించుకుంటూ దేశ ఐక్యత, జాతీయత, దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విధంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అలాగే నగర శివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం డ్రాయింగ్, రంగోళీ పోటీలు నిర్వహించినట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధు, ద్యాప రవి, నవీన్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాలు..

డిచ్‌పల్లి మండల పీఆర్టీయూ కమిటీ



డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని మానవతా సదన్‌లో మంగళవారం మండల పీఆర్టీయూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా నరేశ్‌చంద్ర, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రమణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా మహాలక్ష్మీ, కార్యదర్శి రవీందర్, మహిళా కార్యదర్శిగా నవ్య, ఉపాధ్యక్షుడుగా అమర్‌సింగ్ రాథోడ్‌లు ఎన్నికయ్యారు.

ధర్పల్లి మండలంలో..



ధర్పల్లి:మండల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకట్ రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సతీష్ కుమార్, అసోసియేట్ ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కార్యదర్శిగా ప్రసన్నకుమార్, మహిళ ఉపాధ్యక్షురాలుగా స్నేహలతా ఎన్నికయ్యారు.

నిజామాబాద్ రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: జిల్లాకేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ రూరల్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా గంగా కిషన్, ఆనందకుమారి, కార్యదర్శిగా సురేందర్ రెడ్డి, మహిళా కార్యదర్శిగా ఉమాదేవి ఎన్నికయ్యారు.

తెయూ ఎన్ఎస్‌యూఐ కమిటీ..



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ (నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా) నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోత్ సాగర్ నాయక్, ఉపాధ్యక్షులుగా సీహెచ్ మహేష్ కుమార్, హరీష్, ప్రధాన కార్యదర్శులుగా జనార్దన్, నవీన్, కార్యదర్శులుగా అలియాస్, బాలాజీ, కార్యవర్గ సభ్యులుగా అపర్ణ, రమ్య, మధు, గోవింద్, రాజేందర్, రాజ్‌కుమార్, మహేందర్ ఎన్నికయ్యారు. పూర్వ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,300	వెండి (కిలో)	85,800
22 క్యారెట్స్	67,617	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	45	60
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 10.50, 4.35, 7.40, 10.40 తుఫాన్(తెలుగు)- 1.50
స్క్రీన్-2	మురారి (తెలుగు) - 10.15 భవనమ్ (తెలుగు) - 1.35 కల్కి-2898 2డీ (తెలుగు) - 4.20 తుఫాన్ (తెలుగు) - 7.40 రాయన్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మురారి-12.15, 3.40, 7.10, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00,7.30 శివంభజే(తెలుగు)-1.00 కల్కి-2898 2డీ(తెలుగు)-3.45 మురారి(తెలుగు)-10.45
స్క్రీన్-2	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 1.00, 7.25,10.40 రాయన్(తెలుగు)- 4.15
స్క్రీన్-3	కేసు నెం.15(తెలుగు)- 11.30 పాగల్ వీఎస్ కాదల్(తెలుగు)-1.55 సింబ(తెలుగు)- 4.25 భవనమ్(తెలుగు)-7.10,10.10
స్క్రీన్-4	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)=11.40 సంఘర్షణ(తెలుగు)-2.55 ల్యాండ్ మాఫియా(తెలుగు)-5.20 తుఫాన్(తెలుగు)- 10.40
దేవి	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)- 11.15 2.15 -రాయన్ (తెలుగు)-6.15 9.15
నటరాజ్	భవనమ్- 11.00,2.00, 9.00 మురారి(తెలుగు)-6.00
విజయ్	మురారి(తెలుగు)-9.15 కల్కి-2898 2డీ -2.00,6.00,9.00